



సాయంకాలమైంది నీరెండకూడా అప్పు కోసం తెగతిరిగి దొరక్క వెనుతిరిగిన ‘ఋణపతి’ లా వెలవెలలాడుతోంది. ఆ వీధి నిశ్శబ్దంగా ఉంది. ఎవరూ బయటకనపడడం లేదు. ఇళ్లలోంచి పొగలు పెంకుల్ని చీల్చుకు వస్తున్నాయి. హోరునవీచే గోదావరిగాలికి పక్కవీధిలో ఆడుకుంటున్న పిల్లల కేరింతల ధ్వని అప్పుడప్పుడు ఉపశ్రుతిగా వినవస్తోంది. అయినా ఆ సాయంసంధ్య ఒక గంభీరమైన ప్రశాంతతో ఋషి ఆశ్రమాన్ని గుర్తుచేస్తోంది.

గణపతిరావు పడకకుర్చీని ఇంట్లోంచి మోసుకొచ్చి, ముందున్న మురుగుకాలవకు వంతెనలా పరిచాడు. ఆ కుర్చీకర్రలు రెండూ సక్రమంగా ఉన్నాయని పరీక్షచేసి ధ్రువపరుచుకుని జాగ్రత్తగా కూర్చున్నాడు. రెండు నిమిషాలు గడిచాక ఒడిలో చూసుకుని లోపలికిపోయి ఆంధ్రపత్రిక తెచ్చుకున్నాడు. అది నూనెడాగులతోనూ, సిరామరకలతోనూ, చిన్న చిన్న పద్దులతోనూ నిండి చాలా సిగుపడవలసిన దశలో ఉంది. కాని గణపతిరావుకి (అది మూడురోజుల క్రితం పత్రికైనా) అది చాలు. మూడు రోజుల్లో పత్రిక ముదుసలిదైపోదని అతని నమ్మకం. పైగా అతను కొత్తపత్రిక కొని సంపాదించలేడు. పచారీకొట్లో షావుకార్ని బతిమాలి తిరిగిఇచ్చేసే షరతుమీద తెచ్చి చదువుతూ ఉంటాడు.

కూర్చొని చదవడానికి తయారయ్యేక కళ్లజోడు దగ్గరలేదని గణపతిరావుకి గుర్తొచ్చింది. ఒక పొట్టి నిట్టూర్పువిడిచి లోపలికి పోయి కళ్లజోడు తీసుకొచ్చాడు. మళ్లీ జాగ్రత్తగా కుర్చీలో కూర్చున్నాడు. వెంటనే పేపరు ఇంట్లో మరిచిపోయిన కొత్త పొరపాటు ఇకిలిస్తూ ఎదుర్కొంది. ఎందుకంటే గణపతిరావు జాగ్రత్తగా కుర్చీలో కూర్చుని కళ్ళజోరు చేతనైనంత శుభ్రంగా తుడిచి, ధరించి, కుర్చీ ఆనుకుంటే ఆగుతుందో ఆగదో శాస్త్రీయంగా పరీక్షించి (అనుకోవడమే పరీక్ష) అప్పుడు తాపీగా ఒడిలో పేపరు తీయబోయాడు. ఒడిలో పేపరు లేదు. తన మతిమరుపు చూసేక తనకి మతిమరుపు ఉన్నదని తనకే తెలిసిపోయింది ఊసూరుమంటూ లేచి లోపలి కెళ్లాడు.

ఆ పేపరు ఉండవల్సిన చోటులో లేదు. తను కళ్లజోడు కోసం కొంకెనున్న లాల్చీ దగ్గరకు వెళ్లాడు అప్పుడు అది అక్కడ లేనట్లు. తను అంతకుముందు పంచాంగం

## ‘జ్యేష్ఠ’

చూసి, దానితో పాటు కళ్ళజోడు కూడా అద్దం దువ్వెన్న అమ్మాయి అల్లిక సామానులూ ఉండే అలమరలో పైఅరలో ఉంచినట్లు జ్ఞాపకం వచ్చింది. అప్పుడు తను పేపరు బట్టలపెట్టెమీద ఉంచి వెళ్ళి ఉండాలి బట్టల పెట్టెమీద కాకపోయినా అది ఆగదిలోనే ఉంచి ఉండాలి తను. కాని అది ఈ గదిలో లేదు.


గణపతిరావుకి ఏమీపాలుపోలేదు. అతని తలలో మెదడుకిమారుగా ఏదో ఆముదం లాంటి వస్తువు నిండివున్నట్లనిపించింది. అతనికి భయంవేసింది ఆ మతిమరుపుచూస్తే, తను నడుస్తూ నిద్రపోవడంలేదుకదా! తను ఆ నిద్రలో ఆ పేపరు ఎక్కడేనా ఉంచాడో, లేక ఇప్పుడే నిద్రపోతూ పేపరు కనపడలేదని కలలో వెతుకుతున్నాడో!

ఏదీ తేల్చుకోకుండానే, వంటఇంట్లోకి చూశాడు. అక్కడి మసకచీకటిలో నీలాకాశంమీద పాలపుంతలా కనపడింది. తన అమూల్యమైన, మూడురోజులు వయస్సుగల, షావుకారుకి తిరిగి ఇచ్చివేయవలసిన దినపత్రిక. అతను విసురుగా వెళ్ళి దాన్ని పైకి తీసి, ఆత్రంగా కిటికీ వెలుగులో ఉంచి కొత్త డాగులేమైనా కలిశాయేమో చూశాడు. లేవని తెలిశాక దాన్ని తీసుకుని, అరటిగెల దొరికిన కోతిలాగా, వీధిలోకి పోయాడు. కాఫీగింజలు వేయించి ఆ పేపరుమీద పోయాలనుకున్న ‘ఇంటిది’, అది చూసి కొద్దిగా చిన్నపుచ్చుకుని, మరో ‘పాత్ర’ను అన్వేషించసాగింది.

ఆవిధంగా అన్ని అడ్డంకుల్నీ అధిగమించి, పడకకుర్చీలో జాగ్రత్తగానేకూర్చొని, పేపరు ఎత్తిపట్టుకున్నాడు గణపతిరావు అతనికి చదవాలని మహాకోరికగా ఉంది ప్రపంచవ్యవహారాల్లో జరిగే సంచలనం(మూడురోజులతర్వాతైనా) అతన్ని ఆకర్షిస్తోంది. సూయజ్ గొడవ గణపతి రావుకి అభిమానపాత్రమైంది. ఆ విధంగా...

అయితే అప్పటికి సూర్యాస్తమయం పూర్తయింది గణపతిరావు వార్తల్ని అసలు రుచి కూడా చూడకముందే ఆకాశంలో చుక్కలు వెలిశాయి; ఇళ్ళగదుల్లో గోడల మీద ఒంటరి దీపాలు వెలిగాయి. ఇంజనీరు గారి బంగళాలోంచి రేడియో పాడుతోంది. ఆఫీసుల నించి తిన్నగా ఇంటికిరాక అడ్కడా అక్కడా కాలక్షేపం చేసిన కుర్రగువ్వలు గూళ్ళుచేరుకుంటున్నాయి గణపతిరావు నిరాశతో పూర్తిగా వెనక్కి వాలి ఆకాశం లోకి చూడసాగాడు.

అతనికి భోరున ఏడవాలనిపించింది. కాని అతను ఏడవలేదు. “పేపరు చదువుకోలేని బతుకు-ఏంబతుకు!-” అని ఒక సుదీర్ఘమైన పొడి ఏడుపు ఏడ్చాడు. కొంత ఏడుపయ్యాక, షికారునుంచి తిరిగి వచ్చాడు అతని పెద్దకొడుకు వాణి పేపరు చేతికిచ్చి షావుకారు కిమ్మని పంపాడు అతను ఏరోజు తెచ్చిన పేపరు ఆరోజే తిరిగి ఇచ్చేస్తాడు. ఒకరోజు ఇంట్లో ఉంటే అది రూపుమాసి



న్యాయమూర్తి శ్రీ పి. బసిరెడ్డి.

పోవచ్చు. పేపరు కనపడలేదండి! అని బుర్ర గోక్కోవాలిసొస్తుంది షావుకారు ముందు.

అతను కళ్ళజోడు తీసి కళ్ళు వేలికొసతో తుడుచుకున్నాడు. తనకి తాలూకా ఆఫీసులో గుమాస్తాగా పాతికేళ్ళ అనుభవం ఉంది. పొదుపుగా బతకడంలో ఒక జీవితకాలం అనుభవం ఉంది. తను మాత్రం పేపరు కొని చదువుకోలేని స్థితిలో ఉన్నాడు.

'పేపరు కొనేస్తా' అనుకున్నాడు. ఇలా అనుకోడం అతనికి అలవాటే. 'పేపరన్నీ జాగ్రత్తచేస్తే నెలాఖరున అమ్మేయవచ్చు. సగంసొమ్ము తిరిగొస్తుంది' అనుకున్నాడు. అప్పుడు తను రాత్రి, పగలూకూడా పేపరు చదువుకోవచ్చు. మరకలూ, చిరుగులూ లేక పోయినా కూడా ఎరువు పేపరుకి సొంత పేపరుకి తేడా పోలేదు. సొంత పేపరుమీద మనం పేరు రాసుకోవచ్చు. నచ్చిన సంగతులు పదిసార్లు చదువుకోవచ్చు, అండర్ లైన్ చేసుకోవచ్చు. మన సౌకర్యంకోసం ఇష్టంవచ్చినన్ని మడతలు పెట్టుకోవచ్చు. ఇంకా ఏమైనా చెయ్యొచ్చు తోచినప్పుడు. ఇన్నాళ్ళూ తను సొంతంగా పేపరు కొనకుండా ఎలా ఉండగలిగాడో అని అతనికి ఆశ్చర్యంవేసింది.

గణపతిరావు మనస్సు ప్రశాంతమైంది. నల్లటి ముఖమల్ గుడ్డలాఉన్న ఆకాశమూ, దానిమీద బంగారు పువ్వుల్లాంటి నక్షత్రాలు, గడ్డకట్టిన ఏరులాఉన్న పాలపుంత, ఇంజనీరుగారి ఇంట్లోంచి వచ్చే రేడియో పాట... ఇవన్నీ కలిసి అతని మనస్సులో పాటలు పాడేయి. అతను కొద్దిగా నోరు తెరిచి పైకి చూస్తూ కాలగమనాన్ని, క్రిందనున్న మురుగుకాలవనీ, ఖర్చీ సృష్టించగల ప్రమాదాల్నీ మరిచిపోయాడు.

మర్నాడు అతనూ, పెద్దకొడుకూ కలిసి పేపరు చందా ఎంత ఉండబోతుందో తర్జన భర్జన చేశారు. కొడుకు వెళ్ళి ఏజంటుని అడిగొచ్చాడు.

"నెల మొత్తానికి కొంటాంగా. కమీషన్ ఏం ఉండదూ?" ఉండదనీ, విడిరోజులకీ, ఆదివారాలకి కలిపి అయేది వసూలు చేస్తారని అతనికి తెలుసు. అయినా ఏదో ఆశ!

వెంటనే అతనికి సొంత పేపరులో ఇబ్బందులన్నీ విస్పష్టమైనాయి. అనుకోవడమే గాని సొంత పేపరంటే అంత జాగ్రత్త ఉండదు. నెలాఖరున అమ్మదామంటే పది



ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిజిస్ట్రారు
శ్రీ ఎస్. ఓబులరెడ్డి
—ఫొటో: హానగ్రాఫ్

పేపర్లు కూడా కనపడవు. ఆ కొనే వాళ్ళు అయిన కాడికి అడుగుతారు. మనం అమ్మదామంటే అన్నీ అంతే. ఈ వాదనని కొడుకు సమర్థించినా, 'ఇంటిది' తప్పంది. తనేం న్యూస్ పేపర్లని తినేసే జంతువు కాదంది. జాగ్రత్త చేయడం తనకే ఎక్కువ చాతనవునంది. కాని చివరకు ఒప్పుకుంది. "ఎందుకంటే, మనకి పేపరు రోజూ ఒస్తుంది కాను. రోజూ పొరుగిళ్ళ వాళ్ళు చదివి ఇస్తామని పట్టుకెళ్తారు. మొదట్లో తిరిగి ఇచ్చేస్తారు గాని తరవాత బద్ధకం హెచ్చి 'కనపడ లేదండీ' అంటారు. అమ్మడూ! నీ పాటల పుస్తకం అలాగే కదూ పోయింది!"...

వాళ్ళు పేపరు సొంతంగాకొనడం మంచి పనికాదని నిర్ణయించారు. అయితే గణపతిరావుకి సాయంకాలం ఆ కోరిక పుడుతూనే ఉంటుంది. ఆ విధంగా 'సొంతపేపరు' అతని సంధ్యాసమస్య. ★

ఒకడు : ఇంత ఖర్చుచేసి మీటింగు పెడితే పదిమంది కూడా రాలేదే ?


రెండో : రాకేమండీ ? పందిళ్లు వేసినవాళ్లు లైట్లు, లౌడ్ స్పీకర్లు వగైరా బిగించినవాళ్లు, పొద్దుట్నుంచి ఇక్కడే కాచుకొని కూర్చున్నారు.

* * * *

ఒకడు : వాడిపెళ్లికి ఏదైనా మంచి ప్రజంటు ఇద్దామని ఉంది. ఆ ప్రజంటు ఎల్లప్పుడూ నన్ను జ్ఞాపకం చేసేదిగా ఉండాలి. అలాంటి ప్రజంటు పేరు ఒకటి చెప్పరా ?

రెండో : చేతిలో ఉన్నప్పుడు ఒక లక్ష రూపాయలు ఇస్తానని ఒక కాగితం రాసివ్వు !

—ఎల్. వెంకటేశ్వర్లు.



అడ్వకేట్ జనరల్
శ్రీ దువ్వూరి నరసరాజు